క్లుప్తంగా

9న మండల సర్వసభ్య సమావేశం

మైదుకూరు : మైదుకూరు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 9వ తేదీ బుధవారం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ఏవీ రమణారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో ఉదయం 11 గంటలకు నిర్వహించే ఈ సమావేశంలో అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, మండల పరిషత్ సభ్యులు పాల్గొనాలని ఆయన కోరారు.

నేడు సచివాలయ భవనాల ప్రారంభం

దువ్వూరు : మండల పరిధిలోని జిల్లెల్ల గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లను శనివారం 9 గంటలకు ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి ప్రారంభించనున్నారని ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి తెలిపారు. ఉదయం 7 గంటలకు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.

ఘనంగా శివభక్తేంద్ర స్వామి సంప్రోక్ష హోమం


ప్రత్యేక పూజు అందుకుంటున్న శివభక్తేంద్రుడు

ఖాజీపేట : భక్తుల కొంగు బంగారం కోరిన కోర్కెలు తీర్చే దైవంగా శివభక్తేంద్ర స్వామి వారు కొలువై ఉన్నారు. ఖాజీపేట మండలంలోని ఆర్‌అండ్‌బీ బంగ్లా వద్ద ఉన్న ఆలయంలో సంప్రోక్ష హోమంను ఆలయ కమిటీ అధ్యక్షుడు కూన సుదాకర్‌రెడ్డి, సురేష్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆలయంలో మూడు రోజుల పాటు హోమం నిర్వహించారు. దీని ద్వారా ఆలయానికి తిరిగి ప్రాణప్రతిష్ట జరుగుతుందని పండితులు తెలిపారు. శిఖరాభిషేకంతో పూజాకార్యక్రమాలు పూర్తి చేశారు.

టేక్ హోం రేషన్ పంపిణీ

ప్రొద్దుటూరు : మండలంలోని కామనూరు సెక్టార్ పరిధిలోని అమృతానగర్ 1, 4 అంగన్‌వాడీ కేంద్రాల్లో, దొరసానిపల్లె, సోములవారిపల్లె గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో శుక్రవారం తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా వైఎస్సార్ సంపూర్ణ పోషణ టేక్ హోం రేషన్ పంపిణీ చేశారు. ఇన్‌చార్జి ఎంపీడీఓ రాంతులయ్య, రూరల్ ప్రాజెక్టు సీడీపీఓ అరుణకుమారి మాట్లాడుతూ బిడ్డకు తల్లి పాలు ఇవ్వడం ద్వారా బిడ్డ ఆరోగ్యంగా పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు శ్రీనివాసులు, భాగ్యమ్మ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు ఈశ్వరి, కళావతి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రి సేవలు వినియోగించుకోండి


ఆసుపత్రిలో బాలింతతో మాట్లాడుతున్న నాగార్జునరెడ్డి

పోరుమామిళ్ల : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నడూ లేనివిధంగా వైద్యరంగానికి పెద్దపీట వేస్తున్నారని పంచాయతీరాజ్, రూరల్ డెవలప్‌మెంట్ సలహాదారు నాగార్జునరెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన 50 పడకల ఆసుపత్రిని సందర్శించి మాట్లాడారు. పోరుమామిళ్ల ఆసుపత్రిని 50 పడకలకు అభివృద్ధి చేయడంతో పాటు పూర్తిస్థాయిలో వైద్యులను నియమించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఆస్పత్రిలో బ్లడ్‌బ్యాంక్ ఉందని, మందులకు కొరతలేదని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్ల పంపిణీ

ప్రొద్దుటూరు : మండలంలోని కల్లూరు గ్రామ పంచాయతీ పరిధిలోని నాలుగు అంగన్‌వాడీ కేంద్రాల్లోని లబ్ధిదారులకు శుక్రవారం సర్పంచ్ వల్లూరు శివలక్ష్మి వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను పంపిణీ చేశారు. అనంతరం గర్భవతులకు సీమంతాల కార్యక్రమం నిర్వహించి వారికి పసుపు, కుంకుమ, గాజులు, జాకెట్లు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆరోగ్య మాత తిరునాల పోస్టర్ల విడుదల

కడప కల్చరల్: కడప నగరం రైల్వేస్టేషన్ వద్ద గల ఆరోగ్యమాత పుణ్య క్షేత్రం తిరునాల సెప్టెంబరు 7, 8 తేదీలలో నిర్వహించనున్నట్లు ఆ క్షేత్రం డైరెక్టర్ రెవరెండ్ ఫాఫాఫాదర్ ఎండీ ప్రసాదరావు తెలిపారు. శుక్రవారం ఆ క్షేత్రంలోని తన కార్యాలయంలో ఉత్సవాల పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబరు 7,8 తేదీలలో మరియ మాత ఊరేగింపు, దివ్య బలి పూజ, వాక్య పరిచయ ఉంటాయన్నారు. కార్యక్రమంలో ఈక్షేత్రం సహాయ డైరెక్టర్ రెవరెండు ఫాదర్ డాక్టర్ విల్సన్, మదర్‌లు, సిస్టర్‌లు, మరియ శాంతి దళం యువ శక్తి సభ్యులు శాంతి సొసైటీ సభ్యులు, తిరుణాల కమిటీ సభ్యులు ఆంతోని, డేవిడ్, సెబాస్టియన్, మోహన్ రాజేష్, కళ్యాణ్, వినీత్, సిస్టర్ స్వప్న, లూర్దు తదితరులు పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం

గడపగడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే డాక్టర్ సుధ, శెట్టిపల్లె రఘురామిరెడ్డి


సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధ


మహిళలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

కలసపాడు : పేదల అభ్యున్నతే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే డాక్టర్ సుధ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని మహానందిపల్లె గ్రామ సచివాలయ పరిధిలోని మహానందిపల్లె, సిద్దమూర్తిపల్లె గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యేకు వైఎస్సార్‌సీపీ నాయకులు, అధికారులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్నివర్గాల ప్రజలను అభివృద్ధి పథంలో నడిపించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు పథకాలు అందిస్తూ వారిని ఆర్థికంగా ఆదుకుంటున్నారని తెలిపారు. గత టీడీపీ ప్రభుత్వానికి ప్రస్తుత వైఎస్సార్‌సీపీ పాలనలో తేడాను ప్రజలు గమనించాలన్నారు. సంక్షేమ పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రానున్న ఎన్నికల్లో అండగా నిలవాలని కోరారు. గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా సమస్యలను పరిష్కరించాలని అమె అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు అంకన గురివిరెడ్డి, సూదా రామకృష్ణారెడ్డి, సుదర్శన్, నారాయణ యాదవ్, పురుషోత్తంరెడ్డి, చిత్తారాజశేఖర్‌రెడ్డి, దేవసాని శ్రీనివాసరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు ఎ.విజయభాస్కర్‌రెడ్డి, పులివీరారెడ్డి, పుల్లారెడ్డి, తిరుమల రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, యువ నాయకుడు ఎ.వెంకటరామిరెడ్డి, సింగరయ్య, ఎంపీడీఓ మహబూబ్‌బీ, ఈఓపీఆర్‌డీ మురారి, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

హామీలే కాదు చెప్పనవీ చేసిన మనసున్న సీఎం

మైదుకూరు : ఇచ్చిన హామీలే కాదు.. ప్రజలు అడగకపోయినా అనేక సంక్షేమ పథకాల ద్వారా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లబ్ధి చేకూర్చారని ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని గంజికుంట పంచాయతీలో ఆయన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీలోని ఉత్సలవరం, ఎస్సీ కాలనీ, బీసీ కాలనీ, భోంచేనుపల్లె గ్రామాల్లో ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పథకాల ద్వారా పొందిన లబ్ధిని ప్రజలకు వివరించారు. నియోజకవర్గ సమన్వయకర్త, యువ నాయకుడు శెట్టిపల్లె నాగిరెడ్డితో కలసి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సుదీర్ఘ పాదయాత్రలో ప్రజల కష్టనష్టాలు చూసి చలించిపోయిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కాగానే ప్రజా సంక్షేమం కోసం అనేక పథకాలను, కార్యక్రమాలను రూపొందించి అమలు చేశారని పేర్కొన్నారు. గత ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందని మండిపడ్డారు. ఎమ్మెల్యే శెటిట్టిపల్లె రఘురామిరెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ శెట్టిపల్లె నాగిరెడ్డి తమ దృష్టికి వచ్చిన సమస్యలపై స్పందించారు. పలువురు పింఛన్ మంజూరు చేయాలని, పక్కా ఇల్లు మంజూరు చేయాలని కోరగా వారు వెంటనే స్పందించి మంజూరు చేయాల్సిందిగా అధికారులకు సూచించారు. మాజీ సర్పంచ్ లెక్కల శివప్రసాద్ రెడ్డి, లెక్కల వెంకటరెడ్డి, లెక్కల రామమోహన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమన్నారాయణరెడ్డి, మండల వైస్ ఎంపీపీ ఊటుకూరు రఘురామిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ మూలే సుధాకర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు ఏవీ సుబ్బారెడ్డి, వనిపెంట, తిప్పిరెడ్డిపల్లె, అన్నలూరు సర్పంచ్‌లు గౌస్ లాజం, బండి నాగేంద్రబాబు, అన్నలూరు శ్రీను, ఎంపీటీసీ ఇర్షాద్, వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం నియోజకవర్గ అధ్యక్షురాలు కిరణ్మయి, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రవి, తహసీల్దార్ అనురాధ, ఎంపీడీఓ ఏవీ రమణారెడ్డి, ఏఓ లక్ష్మీప్రసన్న, హౌసింగ్ ఏఈ బ్రహ్మానందరెడ్డి, ఎంఈఓ పద్మలత తదితరులు పాల్గొన్నారు.

సిమెంట్‌రోడ్డు నిర్మాణానికి భూమిపూజ


సిమెంట్‌రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి

పోరుమామిళ్ల : రంగసముద్రం పంచాయతీ రెడ్డినగర్‌లోని దేవస్థానం ఆవరణలో శుక్రవారం నూతనంగా నిర్మిస్తున్న సిమెంట్‌రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి భూమిపూజ చేసి మాట్లాడారు. ఎమ్మెల్యే నిధుల నుంచి రూ.5 లక్షలు ఇప్పిస్తానని దేవస్థాన కమిటీ సభ్యులకు తెలిపారు. రెడ్డినగర్ గత దశాబ్దకాలంలో ఊహించనిస్థాయిలో పెరిగిపోయిందని, ఈ ప్రాంతంలో ఆలయ అవసరాన్ని గుర్తించి చక్కని దేవాలయం ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్న కమిటీ సభ్యులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఫుడ్ కమీషన్ చైర్మన్ చిత్తా విజయప్రతాప్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్‌చైర్మన్ కల్లూరు రమణారెడ్డి, జడ్పీటీసీ ముత్యాల ప్రసాద్, వైస్ ఎంపీపీ-1 సీఎం బాషా, వైస్ ఎంపీపీ-2 చెన్ను రాజశేఖర్, సర్పంచ్ చిత్తా రవిప్రకాష్ రెడ్డి, ఉపసర్పంచులు రుద్రవరం ప్రసాద్, రాళ్లపల్లె రవి, కో ఆప్షన్ మెంబర్ అల్లా, ఎంపీటీసీలు ఇస్సాక్, మహబూబ్‌పీర్, మాజీ ఎంపీటీసీ రామసుబ్బారెడ్డి, పార్టీ జిల్లా కార్యదర్శి చాపాటి లక్ష్మినారాయణరెడ్డి, దేవస్థాన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అన్నదాత సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

లోఓల్టేజ్ పరిష్కారం కోసం సబ్‌స్టేషన్‌ల ఏర్పాటు


రైతు బరోసా కేంద్రంను ప్రారంబిస్తున్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

ఖాజీపేట : పది మందికి అన్నం పెట్టేవాడు రైతు.. అలాంటి అన్నదాతను ఆదుకుని వారి సంక్షేమమే లక్ష్యంగా సీఎం జగన్ ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే రఘురామిరెడ్డి అన్నారు. ఖాజీపేట మండలం కూనవారిపల్లె పంచాయితీ లో 2కోట్లతో నూతనంగా నిర్మించిన 33కేవీ సబ్‌స్టేషన్ ను ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంబించారు. అనంతరం నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రంను ప్రారంబించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈసబ్‌స్టేషన్ ఏర్పాటు చేయడం వల్ల కూనవారిపల్లె, పత్తూరు, నాగపట్నం, సీతానరగం గ్రామాలకు ఎలాంటి విద్యుత్ సమస్యలు లేకుండా విద్యుత్ సరఫరా జరుగుతుందని అన్నారు. 500 వ్యవసాయ, 1200 గృహ విద్యుత్ కనెక్షన్లకు ఎంతో ఉపయోగం కల్గుతుందని అన్నారు. మైదుకూరు నియోజకవర్గంలో ఇంకా 6 సబ్‌స్టేషన్‌లు ఉన్నాయని అన్నారు. డిసెంబర్ నాటికి పూర్తి చేసి రైతులకు ఎలాంటి విద్యుత్ సమస్యలు లేకుండా చేస్తామని హామి ఇచ్చారు. ఈకార్యక్రమంలో మైదుకూరు నియోజకవర్గ సమన్వయకర్త శెట్టి పల్లి నాగిరెడ్డి, ఎపీఐఐసీ డైరెక్టర్ గంగాధర్‌రెడ్డి ఎంపీపీ అబుబకర్ సిద్దిక్, సర్పంచ్ భూమన సుబ్బారెడ్డి, ఎంపీటీసీ రాముడు, రావులపల్లె ఎంపీటీసీ కనపర్తిసుబ్బారెడ్డి, విద్యుత్ శాఖ ఎస్ఈ రమణ, ఈఈలు వెంకటరామిరెడ్డి, నాగరాజు, ఖాజీపేట మండల ప్రత్యేక అధికారి సుబ్బారావు, ఎఓ నాగార్జున పాల్గొన్నారు.

విద్యార్థినులకు వైద్య పరీక్షలు


కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థినులకు వైద్య పరీక్షలు చేస్తున్న దృశ్యం

దువ్వూరు : మండల పరిధిలోని పుల్లారెడ్డిపేట కస్తూర్బా బాలికల పాఠశాలలో శుక్రవారం డాక్టర్ సమీర ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థినులు పౌష్టికాహారం తీసుకోవాలని తెలిపారు. అనంతరం రక్త పరీక్షలు నిర్వహించారు. రక్తం తక్కువగా ఉన్న విద్యార్థినులకు ఐరన్‌కు సంబంధించిన మాత్రలను పంపిణీ చేశారు. మండలంలోని గుడిపాడు బీసీ హాస్టల్, పుల్లారెడ్డిపేటలోని ఎస్సీ హాస్టల్‌లో ప్రొద్దుటూరు డివిజన్ మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసులు ఆధ్వర్యంలో దోమల నివారణకు మందు పిచికారి చేయించారు. ఆరోగ్య విస్తర్ణ అధికారులు వెంకటేశ్వర్లు, మురళీధర్, కస్తూర్బాగాంధీ పాఠశాల ఏఎన్ఎం మాధవీలత, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

ఆప్కాస్ ద్వారా 15 మందికి ఉపాధి


నియామక పత్రాలను అందిస్తున్న ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి

ప్రొద్దుటూరు : ప్రొద్దుటూరు మున్సిపాలిటీలో పనిచేసేందుకు 15 మందిని ఆప్కాస్ ద్వారా నియమించారు. గతంలో డ్వాక్రాలో పనిచేస్తూ వివిధ కారణాల వల్ల వీరి కుటుంబ సభ్యులు మృతి చెందారు. ప్రస్తుతం ఆ కుటుంబ సభ్యులకు శానిటేషన్ విభాగంలో ఉద్యోగాలు ఇచ్చారు. శుక్రవారం గాంధీ పార్కులో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి వీరికి నియామక పత్రాలు అందించారు. వీరికి ప్రతి నెల రూ.21వేలు వేతనం వస్తుందన్నారు. గతంలో కూడా ఇలా కొందరిని ఉద్యోగాల్లో నియమించామన్నారు.

ఉచిత అంబులెన్స్ సేవలు అభినందనీయం


ఉచిత అంబులెన్స్‌ను ప్రారంభిస్తున్న అర్బన్ సీఐ

బద్వేలు అర్బన్ : ఆపదలో ఉన్న పేదల కోసం ఉచిత అంబులెన్స్ సేవలను ప్రారంభించడం అభినందనీయమని అర్బన్ సీఐ జీ.వెంకటేశ్వర్లు తెలిపారు. పట్టణానికి చెందిన శ్వేత అంబులెన్స్ నిర్వాహకులు ఎ.వి.సుబ్బయ్య ఏర్పాటు చేసిన ఉచిత అంబులెన్స్‌ను శుక్రవారం స్థానిక అర్బన్ స్టేషన్ ఆవరణలో సీఐ ప్రారంభించి మాట్లాడారు. బద్వేలు పట్టణంతో పాటు పరిసర గ్రామాల పేద ప్రజల కోసం ఎటువంటి బాడుగ లేకుండా ఉచితంగా అంబులెన్స్‌ను ఏర్పాటు చేయడం గొప్ప విషయమన్నారు. కార్యక్రమంలో అర్బన్ ఎస్ఐ కత్తి వెంకటరమణ, వైద్యులు హరికిరణ్, క్రాంతికుమార్, వాసుదేవరెడ్డి, కోటసుమన్, దినేష్‌కుమార్, చక్రధర్‌రెడ్డి, ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షుడు కె.వి.సుబ్బారావు, బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు అనిల్‌కుమార్‌రాజు, రేషన్ డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

పంట నమోదు పక్కాగా చేపట్టాలి


సమావేశంలో మాట్లాడుతున్న ఏడీఏ నాగరాజ

అట్లూరు : ప్రస్తుత సీజన్‌లో రైతులు సాగు చేసే ప్రతి పంటను పక్కాగా నమోదు చేయాలని సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం.నాగరాజ తెలిపారు. శుక్రవారం మండలంలోని కొండూరు రైతుభరోసా కేంద్రంలో వ్యవసాయ సిబ్బంది, రైతులతో ఆయన సమావేశం నిర్వహించి మాట్లాడారు. పంట నమోదులో ఎలాంటి సమస్యలు ఉన్నా అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. అవకతకవలు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత సిబ్బందిపై ఉందన్నారు. రైతులు కూడా సాగు చేసిన పంటకు ఈ-పంట నమోదు చేసుకోవాలన్నారు. సమావేశంలో ఏఓ రామకృష్ణయ్య, వీహెచ్ఏ రామమోహన్‌రెడ్డి, వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

గొర్రెల రుణాలు చెల్లించకపోతే చర్యలు


సమావేశంలో మట్లాడుతున్న ఈడీ రమణారెడ్డి

పోరుమామిళ్ల : గొర్రెలకు రుణాలు తీసుకున్నవారు చెల్లించకపోవడంతో సమస్యలు ఎదురవుతున్నాయని తక్షణం మొండిబాకీలు వసూలుపై దృష్టిపెట్టాలని గొర్రెల పెంపకందారుల సహకార యూనియన్ చైర్మన్ నాగమల్లేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రమణారెడ్డిలు తెలిపారు. శుక్రవారం పోరుమామిళ్ల ప్రాంతీయ పశువైద్యశాలలో ఏర్పాటు చేసిన బద్వేలు నియోజకవర్గస్థాయి గొర్రెల పెంపకందారుల సమావేశంలో వారు మాట్లాడారు. 2009-2011 సంవత్సరంలో మంజూరు చేసిన రుణాలలో చాలామంది చెల్లించడంలేదన్నారు. వారు వెంటనే రుణాలు చెల్లించకపోతే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో గొర్రెల యూనిట్ల మంజూరు గురించి చర్చించారు. సమావేశంలో ఏడీఏ చంద్రశేఖర్, పశువైద్యులు గీతాప్రియ, పెద్ద బయన్న, నవీన్, వెంకటేశ్వర్లు, శ్రీనివాసులరెడ్డి, చెన్నారెడ్డి, రామారావు, రాఘవేంద్ర, యూనియన్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

వసతిగృహాల్లో విద్యార్థుల భద్రతపై చర్యలు చేపట్టాలి

వైవీయూ: జిల్లాలోని వసతిగృహాల్లో విద్యార్థుల భద్రతకు చర్యలు చేపట్టాలని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ అధికారి డాక్టర్ వల్లూరు బ్రహ్మయ్య పేర్కొన్నారు.
శుక్రవారం కడప నగరంలోని బీసీ బాలుర సమీకృత వసతిగృహంలో జీఓ ఎం.ఎస్. నెంబర్ 46 ప్రకారం స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్‌పై బీసీ వసతిగృహ సంక్షేమ అధికారులకు అవగాహన, శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వసతిగృహాల నిర్వహణకు ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను అమలు చేయాలన్నారు. వివిధ స్థాయిల్లో వసతిగృహాలను పర్యవేక్షించాలని సూచించారు. హాస్టల్స్‌లో విద్యార్థుల భద్రత, రక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకుంటే తీసుకోవాల్సిన చర్యలు, నివేదిక రూపకల్పన, సంక్షోభ నివారణపై సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ ఆఫీసర్‌లు డి. కృష్ణయ్య, నాగేందర్‌రాజు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యభారత్ సేవలు అభినందనీయం


వృద్ధులకు అన్నదానం చేస్తున్న మున్సిపల్ కమిషనర్, ఫౌండేషన్ నిర్వాహకులు

బద్వేలు అర్బన్ : కొంత మంది యువకులు బృందంగా ఏర్పడి ఆరోగ్యభారత్ పేరిట సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని మున్సిపల్ కమిషనర్ కె.వి.కృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఆరోగ్యభారత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక తెలుగుగంగ కాలనీలోని నిరాశ్రయుల వసతిగృహంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించి అనంతరం ఆరోగ్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో మార్పు తీసుకురావడం యువతతోనే సాధ్యమవుతుందని, యువత ఇటువంటి సేవా కార్యక్రమాల్లో ముందుండాలని కోరారు. కార్యక్రమంలో ఆరోగ్యభారత్ ఫౌండేషన్ అధ్యక్షులు టి.రహీమ్, సభ్యులు శ్రీకర్, సునీల్, హరికృష్ణారెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, విశ్వనాధరెడ్డి, సుబ్బయ్య, నిరాశ్రయుల వసతిగృహం నిర్వాహకులు పి.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం

కాశినాయన : మండలంలోని కోడిగుడ్లపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి బదిలీపై వెళ్లిన పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి.సాంబశివారెడ్డి, ఉపాధ్యాయులు విజయకుమార్, ఎం.సి.గురయ్య, ఎం.శ్రీనివాసులు, జీ.హుస్సేన్‌పీరా, సుమన్‌లను శుక్రవారం పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు ఘనంగా సత్కరించారు. అనంతరం బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయులను సన్మానించి గ్రామంలో ఊరేగింపుగా వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో విద్యాకమిటీ చైర్మన్ గురుబ్రహ్మం, స్థానిక గ్రామ పెద్దలు శ్రీనివాసులరెడ్డి, గ్రామస్తులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పరిశోధనల్లో నాణ్యత ముఖ్యం

– వైవీయూ వీసీ ఆచార్య చింతా సుధాకర్


సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న వైస్ చాన్సలర్ ఆచార్య చింతా సుధాకర్

వైవీయూ : అత్యున్నత ప్రమాణాలు, లోతైన అధ్యయనం కలిగిన పరిశోధకులకే డాక్టరేట్‌లు అందాలని, యూజీసీ మార్గదర్శకాలను ఖచ్చితంగా అమలుచేయాలని వైవీయూ వైస్ చాన్సలర్ ఆచార్య చింతా సుధాకర్ పేర్కొన్నారు. శుక్రవారం వైవీయూలో రిజిస్ట్రార్ ఆచార్య వై.పి. వెంకటసుబ్బయ్యతో కలిసి రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సంచాలకులు ఆచార్య చంద్రఓబులరెడ్డి ఆధ్వర్యంలో పరిశోధనలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో పరిశోధనకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పరిశోధనలో నాణ్యత ప్రమాణాలను పెంచేందుకు శాఖలవారీగా రీసెర్చ్ క్లబ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. యూజీసీ అకడమిక్ రెగ్యులేషన్స్-22 ప్రకారం పరిశోధన విధానంలో అత్యున్నత మార్పులు తెచ్చారన్నారు. పీహెచ్‌డీలో కొత్తగా ప్రవేశం పొందేవారికి 12 క్రెడిట్ పాయింట్స్ ఉండాలని పేర్కొన్నారు. పరిశోధకులు ప్రతినెలకొకసారి వారు చేస్తున్న పరిశోధనలు, వస్తున్న ఆవిష్కరణల గురించి చెప్పాల్సిన బాధ్యతను నిబంధనల్లో పొందుపరిచినట్లు తెలిపారు. రీసెర్చ్ మెథడాలజీ, రీసెర్చ్ పబ్లికేషన్స్, రీసెర్చ్ టైటిల్ ఎంపిక ఇలా ప్రతి అంశానికి క్రెడిట్‌లు నిర్ణయించారని తెలిపారు. క్రెడిట్‌లు పొంది, పీహెచ్‌డీ నివేదిక అందజేసిన వారికే డాక్టరేట్ లభిస్తుందన్నారు. డీన్‌లు, బీఓఎస్ చైర్మన్‌లు, పరిశోధక గైడ్లు, ప్రతి ఒక్కరూ పరిశోధన విలువలకు ప్రాధాన్యత ఇస్తూ పరిశోధక పత్రాలు ప్రామాణిక జర్నల్స్‌లో ప్రచురితమయ్యేలా చూడాలన్నారు.
కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్. రఘునాథరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య టి. శ్రీనివాస్, డీన్‌లు ఆచార్య ఏజీ దాము, ఆచార్య పద్మ, ఆచార్య రమణయ్య, ఐక్యూఏసీ సంచాలకులు డా. సుబ్రమణ్యశర్మ, బీఓఎస్ చైర్మన్లు పాల్గొన్నారు.

నులిపురుగుల నిర్మూలనపై అవగాహన

అట్లూరు : ఈనెల 10వ తేదీ వరకు మండలంలో నిర్వహించే జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంపై శుక్రవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ జె.సుజాతమ్మ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ ఎం.ఖాదర్‌వల్లి మాట్లాడుతూ ఈనెల 10వ తేదీ, 17వ తేదీల్లో జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో పక్కాగా నిర్వహించి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సి.మురళీకృష్ణ, పీహెచ్ఎన్ ఎం.లక్ష్మిదేవి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ విజయలక్ష్మి, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణ పనుల పరిశీలన


రోడ్డును పరిశీలిస్తున్న అధికారులు

పోరుమామిళ్ల : పట్టణంలో గత సంవత్సరం రూ.23 కోట్లతో చేపట్టిన రోడ్డు విస్తరణ పనులను శుక్రవారం రోడ్డు భవనాల శాఖ ఎస్ఈ మనోహర్‌రెడ్డి, ఆర్డీఓ ఆకుల వెంకటరమణ, తహసీల్దారు గంగయ్య, రెవెన్యూ సిబ్బందితో కలసి అంబేడ్కర్ సర్కిల్ నుంచి క్లబ్ సెంటర్ వరకు పరిశీలించారు. ఇటీవల మార్కింగ్ ఇచ్చి భవనాల యజమానులకు నోటీసులు అందచేశారు. దానిపై సోమవారం నుంచి నిర్మాణాలు తొలగించి రోడ్డుకు అవసరమైన మేరకు పనులు చేపట్టేందుకు అధికారులు సర్వే చేశారు. క్లబ్ సెంటర్ నుంచి ఆర్టీసి బస్టాండు వరకు డ్రైనేజీ చేపట్టాలని నిర్ణయం తీసుకున్నారు.

భూమి పూజ

ప్రొద్దుటూరు : స్థానిక 23వ వార్డు పరిధిలోని బంగారంగళ్ల వీధిలో రాజాజీ రోడ్డు వద్ద సీసీ రోడ్డు, డ్రైనేజీ కాలువ నిర్మాణ పనులకు శుక్రవారం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి భూమి పూజ చేశారు. రూ.20 లక్షలతో సీసీ రోడ్డు, డ్రైనేజి కాలువలను నిర్మిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, మున్సిపల్ వైస్ చైర్మన్ ఆయిల్ మిల్ ఖాజా, వార్డు కౌన్సిలర్ వడ్ల ఖలీల్, కౌన్సిలర్ కమాల్ బాషా, 22వ వార్డు ఇన్‌చార్జి హిదాయత్, 25వ వార్డు ఇన్‌చార్జి నూరి తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్ ఉదారత


ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వృద్ధుడికి పింఛన్ అందజేస్తున్న వలంటీర్ ప్రశాంత్

గోపవరం : మండలంలోని రాచాయపేట సచివాలయ పరిధిలోని వడ్డెఅగ్రహారం గ్రామానికి చెందిన వెంకటస్వామి అనే వృద్ధుడు అనారోగ్యంతో కడప రిమ్స్‌లో చికిత్స పొందుతున్నాడు. ఈనెల 1వ తేదీ నుంచి పింఛన్ల పంపిణీ చేస్తున్న వలంటీర్ ప్రశాంత్ తన పరిధిలో ఉన్న వెంకటస్వామి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకుని తన స్వంత ఖర్చులతో అక్కడికి వెళ్ళి ఆ వృద్ధుడికి పింఛన్ అందించి తన ఉదారతను చాటుకున్నాడు.

7న జాతీయ బీసీ మహాసభ

కడప కోటిరెడ్డి సర్కిల్: ఈ నెల 7వ తేదిన తిరుపతిలో జరిగే జాతీయ బీసీ మహాసభను విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బత్తల లింగమూర్తి, రాష్ట్ర ఉపాధ్యక్షులు బంగారు నాగయ్య, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంటు గోవిందు నాగరాజులు తెలిపారు. శుక్రవారం నగరంలోని పాతరిమ్స్‌లోని బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 7న తిరుపతిలోని టౌన్ క్లబ్ సర్కిల్ మహతి ఆడిటోరియంలో జాతీయ బీసీ మహాసభ నిర్వహిస్తున్నామన్నారు. ఈ మహాసభకు రాష్ట్ర నాయకులు హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ముఖ్యసలహాదారు సుంకేసుల ఖాదర్ భాషా, జిల్లా మహిళా అధ్యోఉరాలు నారాయణమ్మ, రాష్ట్ర కార్యదర్శి జయశ్రీ, జిల్లా గౌరవ అధ్యక్షులు గురుస్వామి పాల్గొన్నారు.